

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం
- సంగారెడ్డి జిల్లాలో మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు
- 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం
- విద్య, వైద్యం ,సామాజిక భద్రత లక్ష్యం
- మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా చర్యలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

4

అందోల్ లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, జులై 24, 2025 | సంపుటి-1 సంచిక-224 పేజీలు-12

The Largest Readers Local Digital Daily




వివరాలు 3 లో

# అడ్డు గోడలపై కలెక్టర్ మౌనం?

## యథేచ్ఛగా నిర్మాణం.. అడ్డుకోని అధికారగణం

- చర్యలు తీసుకోకుండా అడ్డుగోడలా మారుతున్న అధికారులు
- బడా సంస్థకు కొమ్ముకాస్తున్న వైనం
- సర్కారు భూమిలో నిర్మించినా తప్పుకాదా ?
- తాపీగా నోటీసులు ఇస్తామనడం విడ్డూరం



చట్టం అధికారులకు, బడాబాబులకు చుట్టమైంది.. సామాన్యుడికో న్యాయం, పెద్దోళ్ళకో న్యాయం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు.. అక్రమాలపై ఫిర్యాదులు చేసి నెలలు గడుస్తున్నా కళ్ళు మూసుకున్న అధికారులు తాపీగా ఎవరికీ నష్టం లేదని చెబుతూ నోటీసులు జారీ చేస్తామనడం వారి ఉదాసీనతకు నిదర్శనంగా నిలుస్తోంది..కిందిస్థాయి అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో ఏకంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా బుట్టదాఖలవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమవుతున్నా జిల్లా కలెక్టర్ మౌనం వహించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు..సామాన్యుడు ప్రభుత్వ స్థలంలో ఏదైనా నిర్మాణం చేస్తే ఆగమేఘాల మీద ఉరుకులు, పరుగులు పెట్టి నోటీసులు జారీ చేసి కేసులు పెట్టడం లేదా కూల్చివేతలు చేసి నిజాయితీ అధికారులమని నిరూపించుకునే వారు ఓ బడా సంస్థ ఏకంగా నిబంధనలకు విరుద్ధంగా పెద్ద గోడలు నిర్మిస్తుంటే కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

(రామచంద్రాపురం-సిరిన్యూస్)

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- గల్లీ సమస్యలు పరిష్కారానికి చర్యలు

5






## ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు
- సీజనల్ వ్యాధులు ప్రబలే చాన్స్
- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎరువుల కొరత లేకుండా చూడాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

పనుల్లో వేగం పెంచాలి

5

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంతాలను, జలశయాలను చూడడానికి వెళ్లకూడదు
- అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు
- సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

2



ఆడపిల్లలను వేధిస్తే

## కఠిన చర్యలు

- కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి విచారణ
- విచారణ నివేదిక ఆధారంగా చర్యలు
- నారాయణఖేడ్ బీసీ బాలికల కళాశాల వసతిగృహం వార్డెన్ కె. శారద సస్పెన్షన్
- వార్డెన్ కుమారుడు అరెస్ట్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు
- సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్

2



# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

- లోతట్టు ప్రాంతాలను, జలశయాలను చూడదానికి వెళ్లకూడదు
- అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు
- అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి
- సింగూర్ ప్రాజెక్టు సందర్శన, భద్రత ఏర్పాట్ల పరిశీలన
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్):** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సింగూర్ ప్రాజెక్టు కు వచ్చే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, ప్రస్తుత నీటి మట్టం వివరాలు, ప్రమాద కారణాల దృష్ట్యా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు, కుండపోతలా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని అన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సమర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు. ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి ఇరిగేషన్ ఎఇ, పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ తదితరులు ఉన్నారు.

---

### ఆడపిల్లలను వేధిస్తే

# కఠిన చర్యలు




- కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి విచారణ
- విచారణ నివేదిక ఆధారంగా చర్యలు
- నారాయణఖేడ్ బీసీ బాలికల కళాశాల వసతిగృహం వార్డెన్ కె. శారద సస్పెన్షన్
- వార్డెన్ కుమారుడు అరెస్ట్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు
- జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్) :** వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఔట్సోర్సింగ్ సిబ్బంది విధుల నుండి తొలగింపు. సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో , ఇతర విద్యాసంస్థలలో చదివే ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ హెచ్చరించారు. నారాయణఖేడ్ బిసి బాలికల కళాశాల వసతి గృహంలో వార్డెన్ కె.శారద, ఆమె కుమారుడు వసతి గృహంలోని విద్యార్థినులను వేధిస్తున్నట్లు వసతి గృహంలో ఉండే విద్యార్థినిలు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ ను ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి వసతి గృహంను తనిఖీ చేసి విచారణ జరిపినట్లు తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా అక్కడ పనిచేస్తున్న వార్డెన్ కె శారద ను సస్పెన్షన్ చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఇద్దరిని విధులనుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో వసతి గృహం సంక్షేమ అధికారిని సస్పెన్షన్ చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఇద్దరినీ తొలగించి సంక్షేమ అధికారి శారద కుమారుడు ని ఫోక్సో కేసులో అరెస్టు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ బుక్ చేసినట్లు బీసీ సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే బాలికలను ఎవరైనా వేధిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. బాలికలు ఎలాంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బాలికల భద్రత విషయంలో విశ్వాసంతో ఉండాలని ప్రభుత్వం దృష్టిలో మహిళ బాలికల సంరక్షణకు తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా ఆయా సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

---

### ప్రభుత్వ పాఠశాలల నిధుల

# వినియోగంపై తనిఖీ

**దౌల్తాబాద్,జూలై 23(సిరి న్యూస్):** దౌల్తాబాద్ మండల వనరుల కేంద్రంలో బుధవారం పాఠశాలల నిధుల వినియోగంపై తనిఖీ నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు తెలిపారు. 2024-25 సంవత్సరానికిగాను పాఠశాలల అభివృద్ధికై విడుదలైనటువంటి నిధుల వినియోగంపైన తనిఖీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధులు పకడ్బందీగా పాఠశాల అభివృద్ధికి వినియోగించారో లేదో తనిఖీ చేయడం జరిగింది.దౌల్తాబాద్ ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హాజరయ్యారు.



---

# కేతకి హుండీ ఆదాయం రూ. 28.79 లక్షలు

**ఝరాసంగం జులై 23 ( సిరి న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు.65 రోజులకు గాను రూ. 28 లక్షల 79 వేల 750 వందల రూపాయల (28,79,750) ఆదాయం వచ్చింది. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో స్వామి వారి హుండీలో వేసిన నగదు, నాణేలు లెక్కించారు.భక్తులు సమర్పించిన బంగారు వెండి ఆభరణాలను తిరిగి హుండీ లోనే వేశారు.కామారెడ్డి చెందిన రాజ రాజేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, లెక్కింపులో పాల్గొన్నారు.హుండీ లెక్కింపు పర్యవేక్షకులుగా బొంతపల్లి దేవస్థానం ఈవో శశిధర్ ఉన్నారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, పాలక మండలి సభ్యులు,కే.మల్లయ్య స్వామి, మల్లన్న పటేల్, నవాజ్ రెడ్డి, శివకుమార్ ఝరాసంగం ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.





# అడ్డు గోడలపై కలెక్టర్ మౌనం?

చట్టం అధికారులకు, బడాబాబులకు చుట్టమైంది...సామాన్యుడికో న్యాయం, పెద్దోళ్ళకో న్యాయం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు..అకమాలపై ఫిర్యాదులు చేసి నెలలు గడుస్తున్నా కళ్ళు మూసుకున్న అధికారులు తాపీగా ఎవరికీ నష్టం లేదని చెబుతూ నోటీసులు జారీ చేస్తామనడం వారి ఉదాసీనతకు నిదర్శనంగా నిలుస్తోంది..కిందిస్థాయి అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో ఏకంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా బుట్టదాఖలవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమవుతున్నా జిల్లా కలెక్టర్ మౌనం వహించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు..సామాన్యుడు ప్రభుత్వ స్థలంలో ఏదైనా నిర్మాణం చేస్తే ఆగమేఘాల మీద ఉరుకులు, పరుగులు పెట్టి నోటీసులు జారీ చేసి కేసులు పెట్టడం లేదా కూల్చివేతలు చేసి నిజాయితీ అధికారులమని నిరూపించుకునే వారు ఓ బడా సంస్థ ఏకంగా నిబంధనలకు విరుద్దంగా పెద్ద గోడలు నిర్మిస్తుంటే కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...

## యథేచ్ఛగా నిర్మాణం.. అడ్డుకోని అధికారగణం

- చర్యలు తీసుకోకుండా అడ్డుగోడలా మారుతున్న అధికారులు
- బడా సంస్థకు కొమ్ముకాస్తున్న వైనం
- సర్కారు భూమిలో నిర్మించినా తప్పుకాదా ?
- తాపీగా నోటీసులు ఇస్తామనడం విడ్డూరం

(**రామచంద్రాపురం-సిరిన్యూస్**) సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో నిర్మిస్తున్న భారీ ప్రహారీ గోడల బాగోతం రోజురోజుకి చర్చకెక్కుతోంది. రేడియల్ రోడ్డును ఆనుకొని కిలోమీటర్ల మేర ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి చేపట్టిన అడ్డు గోడల పాపం అంతా అధికారులదే అనే విషయం స్పష్టమవుతోంది. తమ గ్రామానికి చెందిన భూములలో ఎవరో ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణాలు చేపట్టారని, వాటిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఏనాడో ఫిర్యాదు చేసినా అధికారులు మాత్రం ఆ వైపు చూడకపోవడంతో ఈ సమస్య మరింత జఠిలమైంది. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందినా అటు జిల్లా కలెక్టర్ గానీ, ఆర్డీవో గానీ స్థానిక మండల అధికారులు కాని చర్యలకు ముందుకు రాకపోవడం గోడల బాగోతాన్ని మరింత రచ్చకీడ్చింది. ఓ బడా నిర్మాణ సంస్థ తమ గ్రామంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి భారీ గోడలు నిర్మిస్తుందని ఆధారాలతో సహా కంప్లైట్ చేసినప్పుడే అధికారులు స్పందించి ఉంటే పరిస్థితి ఇక్కడి వరకు వచ్చేది కాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ సూపరింటెంట్, ఈఈ, రామచంద్రాపురం రెవెన్యూ అధికారులకు గోడల విషయమై అర్జీలు పెట్టినా ఏ ఒక్క రోజు అటు వైపు చూడలేదని వారు వాపోతున్నారు. కనీసం రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి కూడా లేకుండా ప్రహారీ నిర్మాణాలు చేశారని, ఓ ప్రముఖ నిర్మాణ సంస్థే ఇదంతా చేస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.





### అధికారుల చేష్టలపై అనుమానాలు ?

నాగులపల్లిలో నిర్మిస్తున్న అడ్డు గోడలకు అండగా అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గోడల విషయంపై ఫిర్యాదులు చేయడానికి వెళ్లిన గ్రామస్తులను, స్థానిక లీడర్లను అధికారులే డైవర్ట్ చేశారని, అంతేగాక ఆ బడా నిర్మాణ సంస్థ నుండి రాయబారాలు నడిపారని బహిరంగంగా వినిపిస్తున్న మరో ఆరోపణ. ఫిర్యాదులు అందినా గోడల వైపు తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కన్నెత్తి కూడా చూడలేదనే విషయం గ్రామస్తులు చేస్తున్న ఆరోపణలకు ఊతం చేకూరుస్తోంది. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తున్నారని తెలిసినా రెవెన్యూ అధికారులు ఫీల్డ్ విజిట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అడ్డుగోడలకు కర్త, కర్మ, క్రియలు ఎవరో తెలిసినప్పుడు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోరని గ్రామస్తులు భగ్గుమంటున్నారు.



### నోటీసులు జారీ చేస్తాం...

రవీందర్‌రెడ్డి, ఆర్డీవో సంగారెడ్డి

నాగులపల్లిలో అడ్డుగోడలపై రెండు, మూడు రోజుల్లో నోటీసులు జారీ చేస్తాం. ఈ గోడల వల్ల రైల్వే శాఖ అధికారులకు ఎలాంటి ఇబ్బంది లేదు. గోడల నిర్మాణంతో ఎవరికీ ఎలాంటి సమస్య లేదు. సదరు సంస్థ తమ వెంచర్ అభివృద్ధి కోసం ఉపయోగపడుతుందని గోడ నిర్మాణం చేపట్టారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆ నిర్మాణ సంస్థకు రెండు రోజుల్లో నోటీసులు జారీ చేస్తాం.

- 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం
- సంగారెడ్డి జిల్లాలో మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు
- 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం
- విద్య, వైద్యం ,సామాజిక భద్రత లక్ష్యం
- మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా చర్యలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అందోల్ లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు
- స్వయం సహాయక సంఘాల మహిళల కు రూ.64.81 కోట్లు చెక్కులు పంపిణి



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్):** స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు రూ.53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: రూ.10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: రూ.51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: రూ.64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఓ జ్యోతి, ఆర్ డి ఓ పాండు, ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# పేదలందరికీ రేషన్ కార్డులు

- కలెక్టర్ రాహుల్ రాజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట జులై 23( సిరి న్యూస్ )** రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి పేట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకీర్ అలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు.. నాయకులు నారా గౌడ్.. ఆర్ఎన్ సంతోష్ కుమార్.. దాచా సంగమేశ్వర్. రాజేందర్ గౌడ్. సుభాష్ గౌడ్ కుంట్ల రాములు ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- పనుల్లో వేగం పెంచాలి
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు
- సీజనల్ వ్యాధులు ప్రబలే చాన్స్
- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎరువుల స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్)** వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. చేర్యాల పట్టణంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేపట్టారు. చేర్యాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బంది, వైద్యేతర సిబ్బంది హాట్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. మెడిసిన్ స్టాక్ రిజిస్టర్,ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి,రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చినయ్, ఆస్పత్రిలో మందుల అందుబాటు, సిబ్బంది హాజరు అన్ని సక్రమంగా జరిగి,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, వర్షాకాలం వ్యాధులు వ్యాపించకుండా చూడాలని, ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయొద్దని, ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి డాక్టర్ సరిగా చూస్తున్నా రా లేదా అని తెలుసు కొని,వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమై వివిధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటది కాబట్టి,ప్రతి ఒక్కరూ వేడి చేసి చలార్చిన నీటినే తాగాలని సూచిం చారు. అలాగే వైద్యం కోసం వచ్చే రోగులకు వారికి ఏ వ్యాధి వచ్చింది,వ్యాధి రావడానికి కారణం ఏమిటో వివరించి వైద్యం చేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి, ఆస్పత్రి నిర్మా ణం పూర్తయినందున మెయిన్ రోడ్ నుండి ఆస్పత్రి వరకు అప్రోచ్ రోడ్డు, ఆస్పత్రి ఆవరణలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇప్పటివరకు నిర్వహిస్తున్న ఆసుపత్రిలోని పరికరాలను కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసి వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి డాక్టర్ ను,మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

**★ చేర్యాల పట్టణంలో**

ఇందిరమ్మ గృహాల లబ్దిదారు భూమిగారి పద్మావతి ఇంటికి ముగ్గుపోస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ,ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసు క సరఫరాకు ఇబ్బంది లేకుండా అధికారులు చూసుకుంటారని,త్వరగా బేస్మెంట్ వరకు పూర్తి చేసుకుంటే వారం రోజుల్లో రూ.లక్ష అకౌంట్లో పడతాయని, మిగతావి నిర్మాణాన్ని బట్టి జమ అవుతాయని,త్వర తరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయాలని లబ్ధిదారుకు సూచించారు.

**★ పట్టణంలోని**

ఆగ్రో రైతు సేవ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం గోడౌన్ లో ఎరువుల లభ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధిక,ఏవో యోగేశ్వర్ ను ఆదేశించారు. వానకాలం పంటలకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని,ప్రస్తుతం ఈ షాపులో 640 బ్యాగులు, 208 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. స్టాక్ అయిపోయిన కొద్దీ అవసరమైన స్టాక్ ను తెప్పించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ స్టాక్ అయిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

**దౌల్తాబాద్,జూలై 23(సిరి న్యూస్):** యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ ఎస్సై అరుణ్ కుమార్ హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ను పరిశీలించారు.ఖరీఫ్ సాగుకు రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని యూరియా,ఎరువులను సిద్ధంగా ఉంచిందన్నారు.కొందరు వ్యాపారులు ఆన్లైన్లో స్టాక్ వివరాలు తప్పుగా నమోదు చేస్తూ కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్మార్కెట్లో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు.వ్యాపారులు బిల్లు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు సరిపోయే యూరియా,ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.





సిరి ఎఫెక్ట్

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- గల్లీ సమస్యలు పరిష్కారానికి చర్యలు

**సిద్దిపేట కలెక్టరేట్, జులై 23 (సిరి న్యూస్)** ఈనెల 20న ప్రచురితమైన గల్లీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. స్థానిక పట్టణంలోని ఒకటో వార్డు లింగారెడ్డిపల్లి లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రోడ్డుకు,మురికి కాలువలకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలు,చీదు తొలగించాలని, రోడ్డు పైన పేరుకుపోయి ఉన్న ఇసుకను వెంటనే డ్రోజర్ సహాయం తో తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. పెద్దమ్మ గుడి వద్ద మురికి కాలువలో వర్షపు నీరు ఎలాంటి అంతరాయం లేకుండా వెళ్లేలా చూడాలన్నారు.



గల్లి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఒకటో వార్డు బీజేపీ ఇంచార్జ్ శ్రీనివాస్

సిద్దిపేట కలెక్టరేట్,జూలై 20 (సిరి న్యూస్) కాలనీలో ఏ గల్లి చూసినా సమస్య ఎదురు పడుతుందని ఒకటో వార్డు ఇంచార్జ్ తాటికొండ శ్రీనివాస్ ఆరోపించారు. స్వచ్ఛ సిద్దిపేట అనేది పేరుకు మాత్రమే స్వచ్ఛంగా ఉంది..కానీ సిద్దిపేట ఒకటవ వార్డులో కాలనీలలో చూస్తే ఎక్కడికక్కడ పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని. ఎన్నో అవార్డులు సిద్దిపేటకు వచ్చినా, ఇక్కడి నాయకులు ప్రజా ప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రతి వీధిలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని ఆరోపించారు. వెంటనే సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నక్కల రాజు,కోటగిరి ప్రశాంత్ పూర్ణ గోపాల్,చిట్టి సంజయ్, స్వామి, రాజు, శ్రీనివాస్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రవాణా సౌకర్యం ఎంతో ముఖ్యం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, జూలై 23 (సిరి న్యూస్)** ప్రజా సౌకర్యార్థం ఆర్టీసీ ప్రయాణం ఎంతో ముఖ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి అన్నారు. బుధవారం నెంటూరు గ్రామం నుంచి సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ వరకు వెళ్లే బస్సును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నక్క రాములు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



# జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్) :** పి డి ఎస్ యు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్, సంఘాల ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల బందు సక్సెస్ ఈ బందుకు సహకరించిన ప్రైవేట్ యజమాన్యానికి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పి డి ఎస్ యు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ. సంఘాల నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ జిల్లా కార్యదర్శి దత్తు. రెడ్డి కార్యదర్శి రాజేష్. లు సంయుక్తంగా మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యా శాఖ మంత్రిని నియమించకుండా సాగిస్తున్న పాలనలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో బడ్జెట్ లేమితో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. పేరుకే విద్యా కమీషన్ ఏర్పాటు చేశారు తప్ప వారి సూచనలు అమలుకు నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాక ముందు విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని డిక్లరేషన్లో ప్రకటించినప్పటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే 7 శాతం మించి బడ్జెట్ కేటాయింపులు జరపలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై జూలై 23న విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కు రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల యజమాన్యాలు సహకరించాలని కోరుతున్నాము. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి. ఎన్ ఈ పి-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. ఈ బంధు నిర్వహిస్తున్నాం ఈ బంధుకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్, పిడిఎస్ యు జిల్లా నాయకులు శ్రీకాంత్, దుర్గాప్రసాద్, మాణిక్యం, పాల్గొన్నారు.

# అన్నిస్థానాల్లో బీజేపీ పోటీ

- **జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ**



**నారాయణఖేడ్ జూలై 23 (సిరి న్యూస్) :** ఖేడ్, నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి తరపున నియోజకవర్గం పరిధిలోనున్న అన్ని గ్రామ పంచాయితీల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు బిజెపి తరపున అభ్యర్థులను పోటీలో నిలుపుతామనీ. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పత్తిరి రామకృష్ణ తెలిపారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోనీ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన. సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ద్వారానే స్థానిక గ్రామపంచాయతీలకు నిధులు అందుతాయని ఆయన తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని గ్రామపంచాయతీలకు ఇంతవరకు ఏలాంటి ఫండ్స్ విడుదల చేయకుండా అభివృద్ధిని కుంటూ పడేశాయని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో అభివృద్ధి కుంటూ పడిందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజెపి అభ్యర్థులను బలపరిచి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసిలను అధిక సంఖ్యలో గెలిపిస్తే కేంద్రం నుండి వచ్చే ఫండ్స్ తో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు సైనికుల పనిచేసి బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అరుణ్ రాజ్, రాజశేఖర్ గౌడ్, దశరథ్, పట్నం మాణిక్ పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్) :** మహిళను మహాలక్ష్మిగా గౌరవించడం మన సంస్కృతి, మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి టి.జి.ఎస్.ఆర్.టి.సి నడిపే బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం 09 డిసెంబర్ 2023 నుండి కల్పించడం జరగింది. ప్రయాణించే దూరంపైన, ప్రయాణించే పర్యాయాలపైన ఎటువంటి పరిమితి లేదు. ఈ పథకం ద్వారా 2025 జూలై 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయడం జరిగింది. దీని ద్వారా 6680 కోట్ల రూపాయలు మహిళ మణులు ఆధా చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి న్యూ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూర్పు నిర్మల జగ్గారెడ్డి టిజిఐఐసి చైర్మన్, రీజనల్ మేనేజర్ విజయ భాస్కర్, సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ పాల్గొనడం జరిగింది జరిగింది. రీజినల్ మేనేజర్ విజయకుమార్, ప్రసంగిస్తూ ఇప్పటివరకు సంగారెడ్డి డిపోలో 1.80 కోట్ల మంది మహిళలు ఇట్టి సదుపాయం వినియోగించుకొని సుమారు 76 కోట్ల రూపాయలు ఆధా చేసుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో 3.50 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకొని 1.86 కోట్ల రూపాయలు ఆధా చేసుకోవడం జరిగింది. చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రసంగిస్తూ మహిళలను మహాలక్ష్మి గా కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము అని ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం వల్లన మహిళలకు చార్జీల రూపంలో డబ్బులు ఆధా అవుతున్నాయి బస్సులో ప్రయాణించే మహిళలకు స్వతహాగా ధైర్యంగా పల్లె నుంచి పట్టణాలకు ప్రయాణం చేస్తున్నారని వారిలో ఆత్మస్థైర్యం పెరిగిందని,బస్సులో ప్రయాణించే మహిళలను శాలువా బహుమతి తో ఘనంగా సత్కరించారు, వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులను మహాలక్ష్మి జ్ఞాపకలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా మణులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ కు ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో 37 పాఠశాలలు పీఎం శ్రీ అటల్ టింకరింగ్ ల్యాబ్ కింద ఎంపీక కావడం జరిగింది. జిల్లాలోని నాలుగు శిక్షణా కేంద్రాల్లో జెడ్ పి హెచ్ స్ శివంపేట్, జడ్పీహెచ్ఎస్ బిహెచ్ఇఎల్, జెడ్ పి హెచ్స్ తోగరపల్లి, రెసిడెన్షియల్ లింగంపల్లి పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ సంబంధించి ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు ఉపాధ్యాయులకు కేంద్రీయ బండారు నుంచి వచ్చిన కిషోర్ పర్సన్ల ద్వారా 3డి ప్రింటర్స్, రోబోటిక్స్, సైన్స్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ పైన మారుతున్న సమాజానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాల పైన 111 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎంపికైన పాఠశాలలో విద్యార్థులకు వీటన్నింటిపైన అవగాహన కల్పించవలసి ఉంటుంది. గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు ఆదేశాలు మీరు ఇక్కడ నేర్చుకున్న అన్నింటినీ పాఠశాలలో అమలు చేయాలని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ బాలయ్య, అటల్ టింకరింగ్ జిల్లా నోడల్ ఆఫీసర్, జిల్లా సైన్స్ అధికారి పి సిద్దారెడ్డి, మండల విద్యాధికారులు దశరథ్, బీమ్ సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, సురభి చైతన్య, రాములులు, రిసోర్స్ పర్సన్స్ సాయి భార్గవ్, అఖిల్, శివ లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పటాన్ చెరు, జూలై 23, (సిరి న్యూస్) :** దాదాపు 50 ఏళ్ళj తరువాత పాత మిత్రులు కలుసుకుని, రోజంతాకబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు.1978-79 సంవత్సరం లో జోగిపేట లో పదవ తరగతి చదువుకున్న మిత్రులు అంతా మళ్ళీ ఒకసారి కలుసుకుని తమ గత స్మృతులు జ్ఞాపకాలు చేసుకున్నారు. పటాన్ చెరు సమీపంలో ని పలుగుపోచమ్మ గుడి ఇందుకు వేదికయింది. జోగిపేట ప్రాంతం కు చెందిన వీరందరు ఇప్పుడు వివిధ ఉద్యోగాలు చేసి పదవి విరమణ కూడా చేశారు. కొందరు వివిధ వ్యాపారాలలో స్థిరపడ్డారు. తమ గత గుర్తులను స్మరించుకుంటూ రోజంతా ఉల్లాసం గా గడిపారు. వీరిలో రాజేందర్, కే వి రవీందర్, బాణాల మధు, పెండ్యాల రాములు, టీ. మధుసూదన్, అన్నాసాగర్ సత్యం, రెవెల్లి మల్లేశం, రాచకొండ వెంకటేశం, ఆచం రవీందర్, పిరగారి వెంకటేశం, బి. వెంకటేశం, రంగరి సురేష్, సత్యం ఆర్టిస్ట్, నాగేశ్వర్ రావు, సారా కృష్ణ, ఎన్. అమర్ నాథ్, తదితరులు ఉన్నారు.

# పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

- **జీవో25ను సవరించి పెండింగ్ బిల్లులు చెల్లించాలి**
- **టీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామి రెడ్డి**



**మెదక్ కలెక్టరేట్ జులై 23 (సిరి న్యూస్):** పిఆర్సిని వెంటనే అమలు చేయాలని టిపిటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామి రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఉపాధ్యాయ నాయకులు మెదక్ జిల్లా మెదక్ తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. పిఆర్సి నివేదికను వెలువరించి జులై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలన్నారు. అన్నిరకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు.5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 25 ను సవరించాలని,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న 5 డిఏలలో కనీసం 2 డిఏ లైనా ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన సిపిఎస్ రద్దు ,పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలన్నారు. బేసిక్ పే ప్రకటించాలన్నారు.మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ సంఘల పోరాట కమిటీ నాయకులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, నాచారం శేఖర్, సురేందర్,పిండి నాగరాజు, పీర్ సింగ్, పోచయ్య, గణేష్, ప్రేమ్ కుమార్, శ్యామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకోవాలి

- **నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**





**మనోహరాబాద్, జులై 23 (సిరి న్యూస్):** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా, జడ్పిటీసిలుగా, సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేసే టిఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గౌతోజి గూడెం గ్రామంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ హయంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, మాజీ ఎంపీపీ లు హరికృష్ణ, పురం నవనీత రవి కుమార్ ముదిరాజ్, పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పంచమి రేణుకుమార్, మాజీ జడ్పిటిసి నారాయణ గౌడ్, పోతారం , పార్కిబండ అగ్రహారం గ్రామాల మాజీ సర్పంచ్ లు మాధవరెడ్డి, పూల అర్జున్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి




**నార్సింగి, జులై 23 (సిరి న్యూస్) :** అతివేగంగా లారీని నడుపుతూ తమ కారును వెనుక నుంచి ఢీ కొట్టినందున వెంబడించి ఆపడానికి ప్రయత్నించిన వ్యక్తి ని లారీ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా ఢీ కొట్టగా ఆ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని జాతీయ రహదారి 44 వల్లూరు శివారులో జరిగింది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం రాయపోలు, సిద్దిపేట జిల్లా కు చెందిన సత్తి రెడ్డి (45) తండ్రి మల్లా రెడ్డి కారులో తిప్పాపూర్ లోని తన బంధువుల అంత్యక్రియలలో పాల్గొనడానికి అక్క, అన్నల తో పాటు వెళ్ళి తిరిగి తన గ్రామానికి వెళుతున్నాడు. మార్గ మధ్యంలో వల్లూరు హెచ్.పీ పెట్రోల్ పంపు వద్దకు రాగానే రామాయంపేట నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న హర్యానా రాష్ట్రానికి చెందిన లారీ ను డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వీరు ప్రయాణిస్తున్న కారును వెనుక, పక్క వైపు నుంచి ఢీ కొట్టి ఆప కుండా పారిపోయాడు. కారును ఢీ కొట్టిన లారీని సత్తిరెడ్డి వెంబడించి వల్లూరు బస్టాప్ వద్ద ఆపే క్రమంలో తమ కారును ఆపి లారీని ఆపడానికి ప్రయత్నించగా లారీ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా సత్తిరెడ్డి నీ ఢీ కొట్టి పారిపోయాడు. ఈ క్రమంలో లారీ చక్రాలు సత్తి రెడ్డి తల పై నుంచి వెళ్లగా తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మరణించాడు. ప్రమాదాన్ని చూసిన రోడ్డు పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు కొందరు లారీని వెంబడించి తూప్రాన్ లో లారీని పట్టుకోగా లారీ డ్రైవర్ పారిపోయాడు. సంఘటనా స్థలానికి సిబ్బందితో చేరుకున్న స్థానిక ఎస్ఐ మృతదేహాన్ని రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. మృతుడి సోదరుడు వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# నీళ్లు వెంటనే విడుదల చేయాలి



**మెదక్ కలెక్టరేట్ జులై 23 (సిరి న్యూస్) :** సింగూరు ప్రాజెక్ట్ నుండి ఘనపురం అనకట్ట కు రిపేరెండెన్స్ ప్రకారం రావాల్సిన 0.5 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయాలనీ మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చినట్లు ఒక ప్రకటన లో తెలిపారు.ఇప్పటికే జులై మాసం దగ్గర పడుతున్న వర్షాలు సక్రమంగా పడక రైతులు నానా తంటలు పడుతూ నారుమడ్లు పోసి సతమతం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం సింగూర్ ప్రాజెక్టు నుండి ఘనపురం అనకట్ట కు ప్రతి సంవత్సరం రావాల్సిన వాటా 4.06 టీఎంసీ వాటర్ బేషరతుగా 12,13 సెల్స్ లలో విడుదల చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు. ఘనపురం అనకట్ట రైతులు నారు మడ్లు, వేసిన వరి పైర్లు ఎక్కడ ఎండిపోతాయో అని కలత చెందే అవకాశం ఉన్నందున రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కి సచివాలయం లో వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

# దొంగిలించబడ్డ సెల్ ఫోన్ల రికవరీ

- **బాధితులకు అప్పగింత**



**మనోహరాబాద్, జులై 23 (సిరి న్యూస్) :** మండలంలో ఇటీవల దొంగిలించబడ్డ సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులను పిలిపించి వారికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. గతంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ఎనిమిది సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

# ఫుట్ బాల్ ప్లేయర్స్ కు బహుమతుల ప్రదానం



**నర్సాపూర్, జూలై 23 (సిరి న్యూస్) :** రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ క్రీడలో మెదక్ జిల్లా పోటీపడి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా అధికారులు బహుమతుల ప్రధానంతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంవో సుదర్శనం, జిల్లా స్పోర్ట్స్ సెక్రెటరీ నాగరాజు, కోచ్ భాగ్య, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ఆఫీసర్లు మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నాగుల పల్లి గ్రామం నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికై పోటీపడిన సహస్రను అభినందిస్తూ మెమొంటోను అందజేశారు. క్రీడల లో రాణించి జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫుట్ బాల్ క్రీడాలో నైపుణ్యంతో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తో పాటు, కోచులు, ఆఫీసర్లు పాల్గొన్నారు.




# పట్టు కోసం ప్రయత్నాలు

- బీఆర్ఎస్‌లో ఆసక్తికరంగా మారిన నేతల పర్యటనలు
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నాయకుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డిల పర్యటనలు
- అయోమయంలో పడుతున్న కార్యకర్తలు

రామాయంపేట, జూలై 23 (సిరి న్యూస్) : మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందించడంలో విడివిడిగా ఇవ్వడం జరుగుతుంది. దీంతో ఇద్దరు మధ్య వర్గపోరు నడుస్తుందని ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ అధిష్టానం ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే ఆ కార్యక్రమాన్ని సైతం విడివిడిగా చేస్తున్నారు తప్ప కలిసి ఇక్కడ కూడా చేయకపోవడం జరుగుతుంది. దీంతో కార్యకర్తలు కూడా తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. నియోజకవర్గం లో ప్రజల్లో పట్టు కోసం ఎవరికి వారు తమదైన శైలిలో గ్రౌండ్ వర్క్ తయారు చేసుకుంటున్నారు. కార్యకర్తలను కూడా పార్టీతో పాటు తమకు అనుకూలంగా ఉంచుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బిఆర్ ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే పై పోస్టులు పెడితే వారిపై కేసులు కూడా నమోదు అయ్యాయి. ఈ సంఘటనలో కూడా వీరిద్దరూ విడివిడిగా కార్యకర్తలను పరామర్శించారు తప్ప తాము అండగా ఉంటామని ఉమ్మడిగా చెప్పిన సంఘటనలు. ఒకవేళ ఇద్దరు కలిసి కార్యకర్తలకు అండగా ఉన్నామని చెప్తే కార్యకర్తలకు ధైర్యం ఉండడంతో పాటు పార్టీలో వర్గ పోరు లేదని భావన ఉండేది. నియోజకవర్గాల పునర్విభజన అంశం తెరపైకి వచ్చినప్పటినుండి ఇద్దరు తమ క్యాడర్ను పెంచుకోవడంలో దూకుడు పెంచారు. దీంతో కార్యకర్తలు కూడా కొంతమంది రెండు వర్గాలుగా తయారవుతున్న పరిస్థితి కనబడుతోంది. మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అందరూ కార్యకర్తలను కలుపుకొని వెళ్తుంటే తిరుపతిరెడ్డి మాత్రం కొంతమంది కార్యకర్తలని కలిసి కార్యక్రమాలు చేస్తూ వెళ్తున్నాడని కొందరు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. సీనియర్లను పట్టించుకోకుండా తనకు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే పిలిపించుకొని మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మంచి పట్టున్న మెదక్ నియోజకవర్గం వర్గ పోరు నడుస్తుందని ఇటీవల అధిష్టానం సైతం ఇరువురిని పిలిపించుకొని అడిగినట్లు తెలిసింది.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



పెద్దశంకరంపేట జూలై 23 (సిరి న్యూస్) : పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు ఇవ్వాలి

- వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలు



పెద్దశంకరంపేట.. 23 (సిరి న్యూస్): పెద్ద శంకరంపేట మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ ,తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్ రెడ్డి తో కలిసి పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టరు,జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా బస్తాల కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని సూచించారు.యూరియా బస్తాల నిల్వలు,అమ్మకాలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దుకాణ దారులకు సూచించారు.స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతు... ఎరువులను రైతులకు ఎప్పటికప్పుడు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా డైవర్షన్లు ఏమైనా జరిగితే అటువంటి వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామన్నారు. మన గ్రోమోర్, జగదాంబ ఫర్టిలైజర్స్ , పిఏసిఎస్ తదితర ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన నార్సింగి ప్రెస్ క్లబ్

- శాంతి పరిరక్షణ, నేరాల అదుపు ధ్యేయం అన్న ఎస్ఐ




నార్సింగి, జూలై 23 (సిరి న్యూస్): జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు ఈ నెల 17 న స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బీమరి సృజన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నార్సింగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి సలీం షేక్, ఉపాధ్యక్షుడు అనిల్, కోశాధికారి అరుణ్, కార్యదర్శి నరేందర్ ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారి మీడియా తో నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. నేరాలను అదుపు చేస్తానని, దొంగతనాలను, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పై ఉక్కు పాదం మోపుతానని, పూర్తి స్థాయి శాంతి భద్రత లక్ష్యంగా కొనసాగుతానని అన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహించేది లేదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. మండ ల, గ్రామాల ప్రజలు, నాయకులు శాంతి భద్రత కోసం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్ చదువులకు ప్రవేశాలు



మనోహరాబాద్, జూలై 23 (సిరి న్యూస్) : ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుల కోసం ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండలంలోని కాళ్ళకల్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలవల్ల చదువులకు స్వస్తి చెప్పిన విద్యార్థులకు ఈ ఓపెన్ స్కూల్ చదువుల ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పదవ తరగతిలో అడ్మిషన్ కోసం 14 సంవత్సరాలు ఉండి చదవడం, రాయడం వచ్చి ఉండాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్లో 15 సంవత్సరాలు ఉండి పదవ తరగతిలో ఉత్తీర్ణతులై ఉండాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం కాలకల్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ ఓపెన్ స్కూల్ లో కోసం పాఠశాల హెచ్ఎం నర్సింగ్గం, పాఠశాల ఓపెన్ స్కూల్ సొసైటీ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఉమాదేవిలను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు



మనోహరాబాద్, జూలై 23 (సిరి న్యూస్) : నకిలీ విత్తనాలు, ఎరువులను రైతులకు విక్రయించి వారిని మోసం చేస్తే చర్యలు తప్పవని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులను అధికారులు హెచ్చరించారు. బుధవారం మండలంలో ఉన్న పలు ఎరువుల దుకాణాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ఎస్సై సుభాష్‌గౌడ్ లు తనిఖీ చేశారు. ఆయా దుకాణాలలో ఉన్న విత్తనాలను, ఎరువులను పరిశీలించారు. తనిఖీలు చేసిన ఎరువుల దుకాణాలలో ఎలాంటి అవకతవకలు లేనట్లు గుర్తించామన్నారు. రైతులకు అందించే ఎరువుల, విత్తనాల సరఫరా లో పారదర్శకత పాటించాలని అందుకోసమే ఈ తనిఖీలు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఫర్టిలైజర్ షాపులో నకిలీ విత్తనాల తనిఖీ



- శివ్వంపేట పీఏసీఎస్ లో యూరియా నిల్వలు
- నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి
- శివంపేట ఎమ్మార్వో కమలాద్రి

**శివంపేట్ జూలై 23 (సిరి న్యూస్) :** శివ్వంపేట పీఏసీఎస్ గోదాములో ఉన్న యూరియా నిల్వలను ,మండలంలోని శ్రీ వెంకటేశ్వర రైతు సేవ కేంద్రం లలో నకిలీ విత్తనాల నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు .అన్ని పర్టిలైజర్ దుకాణా లలో ఎరువులకు సంబందించిన స్టాక్ వివరాలు తప్పకుండ ఉండాలని, ఎన్ని బ్యాగులు యూరియా ప్రస్తుతం దుకాణంలో ఉన్నాయో వివరాలు తెల్పేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని ఆయన ఆదేశించారు పర్టిలైజర్ దుకాణాలను ప్రతి రోజు తనిఖీ చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారులను ఆర్డిఓ మైపాల్ రెడ్డి ఆదేశించారు..రైతులకు యూరియాను విక్రయించకుండా కంపెనీలకు, డీజిల్ తయారీదారులకు అమ్మితే డీలర్లపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.పర్టిలైజర్ దుకాణాల ద్వారా ఇదివరకు రైతులకు అమ్మిన యూరియా వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించి, గ్రామాలకు వెళ్లి రైతులు వేసిన పంట వివరాలు, యూరియా తీసుకున్నది.. వాడుకున్నది నిజమేనానని దర్యాప్తు చేయాలని ఆయన ఆదేశించారు.రైతుల పేర్లు చెప్పి ఇతరులకు యూరియాను అమ్మితే డీలర్ షిప్ లు రద్దు చేస్తామని, అన్ని షాపులలో యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.యూరియా కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని, బస్సులు, బహిరంగ ప్రదేశాలలో టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు అందుబాటులో ఉంచుతామని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో శివంపేట ఎమ్మార్వో కమలాద్రి , పీఏసీఎస్ సీఈఓ మధు , ఆర్ ఐ కిషన్ ఏఓ లావణ్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలను చెల్లించాలి

## ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్, జులై 23 (సిరి న్యూస్) :** హాస్టల్ ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు తక్షణమే కాస్మొటిక్ ఛార్జీలను చెల్లించాలని ఎమ్మెల్యే సునితారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ అడ్వైజరీ కమిటి సమావేశాన్ని సునితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెను ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని హాస్టల్ వార్డెన్స్ కు సూచించారు,హాస్టల్ లోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉంటేనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే అవకాశం ఉందని అన్నారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస వసతులను ఏర్పాటు చేయాలన్నారు, ఈ సమావేశంలో కొన్ని హాస్టల్ లకు సంబంధించి డ్రైనేజీ మరియు కాంపౌండ్ వాల్స్ సమస్యలు తన దృష్టికి వచ్చిన సందర్భంగా త్వరలో దశల వారిగా వాటిని పరిష్కరిస్తామన్నారు, పదవ తరగతి విద్యార్థుల తరగతుల బోధన పైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వసతి గృహాలలో ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుక రావాలి అన్నారు ఈ కార్యక్రమంలో డీ.టీ.డీ.ఓ.నీలిమ,మెదక్ ఏబీ సబ్ డీఏవో గంగ కిషన్,సంగారెడ్డి ఏబీ సబ్ డీఈఓ జ్యోతి, ఎంఈఓ తారా సింగ్, బుచ్చా నాయక్, ఏఎస్ఈడీ లింగేశ్వర్ లు పాల్గొన్నారు.

# డిలైలో ప్రాథమిక పాఠశాల ప్రారంభం

- బడిడు పిల్లలను బడిలోనే చేర్పించాలి
- ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



**మనోహరాబాద్, జులై 23 (సిరి న్యూస్) :** బడీడు పిల్లలను ప్రభుత్వ బడుగులోనే చేర్పించాలని ఇందుకోసం విద్యార్థులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహకారాలు ఉంటాయని విద్యా పరిరక్షణ కమిటీ సెక్రటరీ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం మండలంలోని కూచారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మధిర గ్రామమైన డీలైలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించే ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ప్రారంభించారు. బడిలో చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫారాలు అందజేశారు. పాఠశాల ప్రారంభించిన అనంతరం లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రభుత్వ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ లు పాఠశాలను సందర్శించారు. గ్రామంలో పర్యటించి బడి బయట ఉన్న పిల్లల పిల్లల వివరాలను ఆరా తీశారు. ఈ గ్రామం సమీపంలో ఉన్న పారిశ్రామిక ప్రాంతంలో వరుస కూలీలతో మాట్లాడుతూ తమ పిల్లలను ఈ బడిలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని వారికి సూచించారు. 14 సంవత్సరాల వయసు లోపు ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారాలను అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు డీఈఓ కు సూచించారు. నూతన నంగా ఏర్పాటుచేసిన పాఠశాలకు అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. రెండు రోజుల్లో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. వీరి వెంట మండల విద్యాధికారి మల్లేశం. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గట్లు తయారుచేసే యంత్రంతో రైతులకు అవగాహన



**వెల్దుర్తి జూలై 23, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల పరిధిలోని హాస్తలపూర్ గ్రామంలో రైతు నరసింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గట్లు తయారుచేసే యంత్రం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా గంటకి ఐదు నుండి ఆరు ఎకరాల వరకు గట్లు తయారు చేసుకోవచ్చని, దీని ద్వారా కూలీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని, అలాగే ఎకరానికి అయ్యే ఖర్చు 2000 నుంచి 2500 వరకు ఆదా చేసుకోవచ్చని అన్నారు. ఈ పద్ధతి ద్వారా కూలీల కొరత మరియు సమయంను ఆదా అవుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మజీద్ అలీ, వందన మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నిర్ణీత ధరలకే ఎరువులు విత్తనాలు విక్రయించాలి



**నార్సింగి, జూలై 23 (సిరి న్యూస్) :** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని జూనియర్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల తనిఖీ సందర్భంగా ఈశ్వరమ్మ మాట్లాడుతూ కలెక్టర్, ఆర్.డీ.ఓ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలు తనిఖీ చేస్తున్నామని తెలిపారు. తనిఖీ లో భాగంగ స్టాకు, అమ్మకం రిజిస్టర్లను, నిలువ ఉన్న ఎరువుల స్టాకు పరిశీలించినట్లు తెలిపారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదు తప్పనిసరిగా అందించాలని, నిర్ణీత ధరలకే విక్రయించాలని సూచించడం జరిగిందని అన్నారు. డీలర్లు రైతులకు విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, అవకతవకలకు పాల్పడినా ఆర్.డీ.ఓ కార్యాలయంలో తెలుపాలని, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనపురం ప్రాజెక్టుకు సింగూరు నీరు విడుదల చేయాలి

- మంత్రికి వ్యవసాయ కమిషన్ చైర్మన్ లేఖ
- కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వెల్లడి



**పాపన్నపేట జూలై 23 (సిరి న్యూస్):** మెదక్ జిల్లాలోని ఘనపురం ప్రాజెక్టు(వన దుర్గ ప్రాజెక్ట్) కు సింగూరు నీటిని తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. ఈ విషయాన్ని మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు.

**వర్షాభావ పరిస్థితులు, రైతుల ఆందోళన**


ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఘనపురం ఆనకట్ట కింద వరి తూకాలను వేసిన రైతులు, నీటి కొరత కారణంగా నాట్లు వేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీరు అందకపోతే భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు.

**సింగూరులో పుష్కలమైన నీరు**

ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో సుమారు 19 టీఎంసీల నీరు నిల్వ ఉందని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ నీటిని ఘనపురం ప్రాజెక్టుకు మళ్లించడం ద్వారా రైతులను ఆదుకోవచ్చని ఆయన సూచించారు. కనీసం నాట్ల కోసం 0.3 టీఎంసీల చొప్పున మూడు నుంచి నాలుగు సార్లు నీటిని విడుదల చేయాలని కోదండరెడ్డి తన లేఖలో మంత్రిని కోరారు.

**ప్రభుత్వానికి కీలక సూచనలు**

గతంలో డెడ్ స్టోరేజ్‌లో ఉన్న నీటిని కూడా సింగూరు నుంచి విడుదల చేసిన,సందర్భాలున్నాయని కోదండరెడ్డి గుర్తు చేశారు. నీటిని విడుదల చేయకపోతే రైతులు తీవ్ర ఆందోళనకు దిగే అవకాశం ఉందని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ప్రచారానికి దారితీస్తుందని చైర్మన్ తన లేఖలో స్పష్టం చేశారు. ఇప్పటికే మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు కూడా మంత్రిని కలిసి నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారని ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోదండరెడ్డి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.



Phone: 040-2955 8345
tgafwc.2024@gmail.com

Telangana Agriculture and Farmers Welfare Commission

To
The Hon'ble Minister for Irrigation and CAD
Government of Telangana
Hyderabad

Lr. No. TGAFWC/40/2025 dt: 23-07-2025

Subject: Request for Immediate Release of Water to Ganpur Ayacut Farmers under Singur Project - Reg.

I invite your kind attention to the subject cited and inform that the farmers under the Ganpur ayacut of the Singur Project, falling under Medak and Narsapur Assembly Constituencies are presently in urgent need of water for paddy transplantation.

Farmers in the said region traditionally cultivate Paddy every year. Currently, rice nursery beds are raised and the process of transplantation is due. As per the latest available data, there is 19 TMC of water in storage and inflow levels are significantly high.

It may kindly be recalled that during the previous administration, water was released to this ayacut even under less storage conditions. In the current scenario, any delay or denial of water release may lead to serious crop failure, farmer distress, and adverse public sentiment, potentially inviting criticism against the present government.

Farmers from this area have already submitted representations to the Telangana Agriculture and Farmers Welfare Commission, seeking immediate relief. In view of the above, it is urgently recommended that water may be released to the Ganpur ayacut in 3 to 4 phased installments of 0.3 TMC each, to safeguard the current Paddy crop and support the livelihood of the farmers.

M. Kodanda Reddy,
Chairman,
Telangana Agriculture and
Farmers Welfare Commission

1st Floor, BRKR Bhavan, Adarsh Nagar, Hyderabad, Telangana - 500063

# మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఎన్నికల కార్యశాల



**నార్సింగి, జూలై 23 (సిరి న్యూస్):** బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజెపి మండల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రాభారీగా సీనియర్ నాయకుడు నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వివిధ మోర్చా ల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణాలు

**నారాయణఖేడ్ జూలై 23 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాలు కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ ఆర్టీసీ బస్సులలో 200 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణాలు చేసిన సందర్భంగా మహిళా సంబరాలలో భాగంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప పని మా ప్రభుత్వం మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళల పట్ల చిత్తశుద్ధితో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వలన ఎంతో మంది పేద మహిళల ఉచిత బస్సులలో ప్రయాణించడం వలన వారికి ఎంతో మేలు జరుగుతుందని ఆర్థికంగా కూడా ఎంతో ఉపయోగపడే విధంగా ఉందని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 200 కోట్ల మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వలన ఆర్టీసీ ఆదాయం కూడా పెరిగిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పట్టించుకున్న పాపనా పోలేదని ఆర్టీసీ సిబ్బంది 100 రోజుల సమ్మె నిర్వహిస్తే కనీసం వారిని పిలిచి సమస్యలు కూడా అడగలేదన్నారు. ఎక్కువ సార్లు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మహిళలను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, తాహిర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరి రెడ్డి ముంతాజ్ మాజీ ఎంపీటీసీలు, సంఘన్న న్యాయవాది, మున్సిపల్ పట్టణ కౌన్సిలర్లు, తౌసిఫ్ మోల్ సాబ్, శంకర్ ముదిరాజ్, సర్దార్ నాయక్, శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత

# ప్రతి ఒక్కరి బాధ్యత

- గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ

**గుమ్మడిదల, జూలై 23 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మున్సిపల్ కమిషనర్ దశరథ కోరారు. బుధవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యాధుల నియంత్రణపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం కల్పించాలని సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పైన దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియచేయాలని సూచించారు. ఆగస్టు 10 వ తేదీ నుండి ఎండిఏ కార్యక్రమం లో ఆల్బెండజోల్, డి ఈ సి మాత్రలు, సూదులు, మాత్రలు ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫైలేరియా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నిర్మూలనకు ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రత లేకుండా అమర్చిన

# ట్రాన్స్ ఫార్మర్



**గుమ్మడిదల రూరల్ జూలై 23 (సిరి న్యూస్):** రోడ్డు పక్కన భద్రత లేకుండా అమార్చిన ట్రాన్స్ఫారం గుమ్మడిదల మండలం గుమ్మడిదల నుండి బొంతపల్లి కి వెళ్లే హైవే రోడ్డుకు అనుకొని భారత్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న ట్రాన్స్ఫారం కి ఎలాంటి భద్రత లేకుండా అమార్చారు ఇక్కడ పశువులు కానీ మనుషులు కానీ వెళ్లే టప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తున్నాయి ఇది వర్షాకాలం సందర్భంగా చిన్నపాటి వర్షానికి ట్రాన్స్ఫారం పక్కనుండి నీరు తరచుగా ప్రవహిస్తుంది అందువల్ల వర్షాకాలం సందర్భంగా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది ట్రాన్స్ఫారం కి పక్కన భారత్ పెట్రోల్ బంక్ ఉంది అందుకుగాను ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు భయ ఆందోళనలకు గురవుతున్నారు ఎలక్ట్రిసిటీ అధికారులు ట్రాన్స్ఫారంపై చర్య తీసుకోవాలని ప్రజలు తెలిపారు

# ఇందిరా మహిళా శక్తి రేషన్ కార్డుల పంపిణీ

- పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జులై 23 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంలో భాగంగా మహిళాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన సందర్భంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాలొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు మొదటి ఏడాదిలో 2100 కోట్ల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పాఠశాలలు క్యాంటీన్లు స్కూల్ యూనిఫాంలో తయారీ వంటి ప్రభుత్వ పనులు మహిళలకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రుణాలు వారి కుటుంబాలలో కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయి, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల జీవితాలలో భారీ మార్పులు తీసుకువస్తాయని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఇదే ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ,తదితర ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గా ఎన్. ఉమా హారతి నియామకం



**నారాయణఖేడ్ జూలై 23 (సిరి న్యూస్) :** రెవెన్యూ డివిజన్ కు సబ్ కలెక్టర్ పోస్ట్ మంజూరు అయ్యింది. ఈ మేరకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు బుధవారం ఆరు రెవెన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గా 2023 ఐఏఎస్ కేడర్ కు చెందిన ఎన్. ఉమా హారతిని నియమించారు. ఉమా హారతి హైదరాబాద్ ఐఐటీలో సివిల్ ఇంజనీరింగ్ లో బీటెక్ పూర్తి చేశారు. సివిల్ సర్వీసెస్లో మూడవ ర్యాంక్ సాధించారు. ఐఏఎస్ రెండవ దశ శిక్షణ పూర్తయిన అనంతరం 2023 బ్యాచ్ కు చెందిన ట్రేని ఆఫీసర్లకు ఈ మేరకు పోస్టింగు అందించారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలలి



**ఝరాసంగం జూలై 23 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు.2015 నుంచి సేవలందిస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు ఉద్యోగ భద్రత, సౌకర్యాల కొరత, వేతన సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని బుధవారం ఎంపీడీఓ మంజుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025 జనవరి నుంచి వేతనం రూ.22,750 నుంచి రూ.19,500కు తగ్గించడంతో ఆర్థిక నష్టం జరుగుతోందని, ఏప్రిల్, మే, జూన్ 2025 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆపరేటర్లు కోరారు. గత 10 ఏండ్లుగా ఉద్యోగ భద్రత, సౌకర్యాలు లేకపోవడంతో హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, ఈ సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని ఎంపీడీఓ ను కోరారు.సమస్యల పరిష్కారం కోసం 23 జులై 2025 నుంచి శాంతియుత ఆందోళన, 24 జులై 2025న పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం వద్ద విధుల బహిష్కరణకు సంఘం నిర్ణయించిందని అన్నారు. పెండింగ్ వేతనాల చెల్లింపు, ఉద్యోగ భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆపరేటర్ల సంఘం ఎంపీడీఓను కోరింది.పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సక్సెస్

- ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం




**కొండాపూర్ 23 జూలై (సిరి న్యూస్) :** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల బందు సక్సెస్ ఈ బందుకు సహకరించిన ప్రైవేట్ యజమాన్యానికి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పి డి ఎస్ యు ఏఐఎస్ఎఫ్ .ఎస్ఎఫ్ఐ. సంఘాల నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ జిల్లా కార్యదర్శి దత్తు. రెడ్డి కార్యదర్శి రాజేష్. లు సంయుక్తంగా మాట్లాడుతూరేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యా శాఖ మంత్రిని నియమించకుండా సాగిస్తున్న పాలనలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో బడ్జెట్ లేమితో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. పేరుకే విద్యా కమీషన్ ఏర్పాటు చేశారు తప్ప వారి సూచనలు అమలుకు నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాక ముందు విద్యకు 15% నిధులు కేటాయిస్తామని డిక్లరేషన్లో ప్రకటించినప్పటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే 7% మించి బడ్జెట్ కేటాయింపులు జరపలేదు కార్యక్రమంలో SFI జిల్లా అధ్యక్షుడు మహేష్. PDSU జిల్లా నాయకులు శ్రీకాంత్, దుర్గాప్రసాద్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు

# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జూలై 23 (సిరి న్యూస్) :** వీరశైవ లింగాయత్ సమాజం పటాన్ చెరు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విశ్వశాంతి కై పటాన్ చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించే 18వ మహా పాదయాత్ర పోస్టర్ ను బుధవారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. విశ్వశాంతికై 18 సంవత్సరాలగా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో ఫలారం బండి వేడుకలు




**పటాన్ చెరు, జూలై 23 (సిరి న్యూస్):** పటాన్ చెరు ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో అమ్మవారి పలారం బండి, తొట్టెల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణం ముదిరాజ్ సంఘం, ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి పలారం బండి, తొట్టెల ఊరేగింపుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పాల్గొని, భక్తజనులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముదిరాజ్ సంఘం నేతలు, యువత, మహిళలు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పల్లకీలు, పూర్ణకుంభాలతో ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ సామాజిక వర్గం స్థిరత్వానికి అర్చనలు, సంస్కృతీ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యం కలిగి ఉన్నాయని అన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచి ఉపాధి అవకాశాలు కల్పించాలి



• అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (సిరి న్యూస్) :** కర్మాగారాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పనా శాఖ, ఐటిఐ ప్రిన్సిపల్స్, ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తన ఛాంబర్ లో తెలంగాణ గేట్వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ (టి-గేట్) విధానం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆధునిక అవసరాలకు ఇచ్చేలా ప్రభుత్వం ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏసీలుగా మార్చింది . అందులో భాగంగా తెలంగాణ గేట్వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ (టి-గేట్) విధానం తీసుకొచ్చిందన్నారు. జిల్లాలో అన్నిరకాల పరిశ్రమలు ఐటీఐ/ఏటీసీలతో ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకోవా లని ఆదేశించింది. ప్రతి సంస్థ సదరు ఐ టి ఐ ,ఏటీసీ విద్యార్థులకు అప్రెంటీస్ షిప్, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేసింది. వీటిలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలోని పరిశ్రమలు, ప్రయివేట్ కంపెనీలలో సైతం ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు తెలియజేశారు. తదుపరి జరిపే ఐటీఐ, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లల్లో అడ్మిషన్ల కోసం ఐటీఐ కార్యాలయంలో గాని www.telangana.gov.inలోగాని సంప్రదించా లని కోరారు. ఏటీసీ సెంటర్లలో ప్రస్తుతం ఉన్న ట్రేడ్లు కాకుండా మరో ఆరు కొత్త కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ఆరు ఐటిఐ ,ఎటిసి ,సెంటర్లలో సీట్ల ఈ విధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. పటాన్చెరు ప్రభుత్వ ఐటిఐ లో మొత్తం 172 కి గాను, 92 సీట్లు ప్రవేశాలు జరిగాయని, 80 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటిసి లో 172 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఐటిఐ సంగారెడ్డి లో మొత్తం 388 కి గాను, 202లో సీట్లు ప్రవేశాలు జరిగాయి. ఇంకను 186 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటిసి లో 172 సీట్ల గాను 70 సీట్లు ప్రవేశాలు జరి గాయి. ఇంకను 102 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. హత్నూర ప్రభుత్వ ఆర్ ఐ టిఐలో మొత్తం 108 సీట్లు గాను,39 అడ్మిషన్లు జరిగాయని, ఇంకా 69 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏటిసి లో 172 సీట్లకు గాను 69 సీట్లు అడ్మిషన్లు జరిగాయని, ఇంకనూ 103 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో మూడు ప్రభుత్వ ఐటిఐ ,ఏటిసి లలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 31 వరకు ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అర్హత గల విద్యార్థిని ,విద్యార్థులు http://iti.telangana.gov.in వెబ్ సైడ్ నందు దరఖా స్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డి.రవీందర్ రెడ్డి , జిల్లా ఉపాధి కల్పనా అధికారి అనిల్ కుమార్, ఐ ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ కమిటీ రితీష్ మిట్టల్ , ఓ. సత్యనారాయణ, టిఐ ప్రిన్సిపల్స్, సుబ్బలక్ష్మి తిరుపతిరెడ్డి ,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేయాలి

• సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్



**గుమ్మడిదల, జులై 23 (సిరి న్యూస్) :** వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి పోటీ చేయాలని సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్ కార్యకర్తలకు సూచించారు. బుధవారం గుమ్మడిదల పురపాలక సంఘంలోని మల్లన్న గుడి వద్ద మండల శాఖ అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండల స్థాయి పదాధికారులకు,శక్తి కేంద్రాల ఇన్చార్జ్ లకు, భూత్ అధ్యక్షులకు, బూత్ కమిటీ సభ్యులకు సూచనలు సలహాలు చేశారు. పార్టీ నుండి ప్రతి ఒక్క నాయకుడు ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సారా సుజలక్ష్మి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోముల్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మొల్లగూడం సాయికుమార్, మండల కమిటీ సెక్రెటరీ ఆర్గనైజర్ సర్ రెడ్డి గారి వీరారెడ్డి, మండల కోశాధికారి రాజశేఖర్, పదాఅధికారుల మహిళ సెక్రెటరీ సుంకరి కవిత, అనిత, భూత్ అధ్యక్షులు కానుకుంట ముత్యాల గౌడ్, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కుమ్మరి భాగయ్య, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమ్మడిదల నూతన ఎస్సైకి సన్మానం



**గుమ్మడిదల రూరల్ జూలై 23 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన లక్ష్మీకాంత్ రెడ్డికి మంబాపూర్ గ్రామ మాజీ పాలకవర్గ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించారు.అనంతరం తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎలాంటి శాంతి భద్రతల విషయంలో విఫలం కాకుండా చూడాలని అన్నారు అందుకుగాను మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సహకారం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తలారి దయానంద్, వార్డు సభ్యులు మద్దూరి లక్ష్మణ్, గొట్టిముక్కుల రాజు, తదితరులు పాల్గొన్నారు

## గుమ్మడిదల ఎస్సైగా లక్ష్మీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**గుమ్మడిదల రూరల్ జూలై 23 < (సిరి న్యూస్) :** గుమ్మడిదల నూతన ఎస్సైగా లక్ష్మీకాంత్ రెడ్డి బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ప్రస్తుతం వట్పల్లిలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి బదిలీపై గుమ్మడిదల పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన భరత్ భూషణ్ చార్మినార్ కి బదిలీపై వెళ్ళినారు ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలో శాంతి భద్రతల విషయంలో విఘతం కలగకుండా చూస్తానని అన్నారు మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకారం అందించాలని తెలిపారు

## పెండింగ్ ఫీజులు, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి




**అందోల్, జులై 23 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్ డిమాండ్ చేశారు.ఎన్ ఈ పి-2020 రద్దు చేసి, తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయకుండా తీర్మానం చేయాలి. బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ ఎఫ్ ఐ-పిడి ఎస్ యు జోగిపేట ఆధ్వర్యంలో విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్,పి డి ఎస్ యు జిల్లా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పరుస్తున్న ఇతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించా లేదని. రోజురోజుకి ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. విద్యార్థుల రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ దాదాపు 8,000 కోట్లకు పైగా ఈ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది. కావున పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఇఓ, డిఇఓ, లెక్చరర్స్,ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలి,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల, హస్టల్స్ భవనాలుకు స్వంత భవనాలు నిర్మించాలి.గురుకులాల సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు . రాజు. అనిల్. కుమార్. పిడిఎస్ యు నాయకులు. నాని. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ బీసీ బాలికల హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్

**నారాయణఖేడ్ జూలై 23 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని బాలికల బిసి కళాశాల వార్డెన్ కర్ర శారద చౌహన్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉద్యోగ వీధిలో నుండి సస్పెండ్ చేస్తూ జీవో జారీ చేశారు. వార్డెన్ కర్ర శారద చౌహాన్ వీధులకు సక్రమంగా నిర్వహించకపోవడం ఆమె కుమారుడు కర్ర రాజేష్ చౌహన్ ప్రతిరోజు హాస్టల్ కు వస్తూ విద్యార్థులను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని సిబ్బంది బూతులు తిడుతూ రాజేష్ ప్రవర్తన తెలిసినా పట్టించుకోకుండా కొడుకుని వెనుకేసుకొస్తూ విద్యార్థినులను సర్దుకుపోవాలని ఉచిత సలహాలు ఇస్తూ ఇంటి వద్దనే ఉంటూ కొడుకును హాస్టల్ కు పంపి ప్రోత్సహించినందుకు ఆమెపై వేటు పడింది. విద్యార్థినులు వారి తల్లిదండ్రులు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కర్ర శారద చౌహన్‌ను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.